News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :365 | ఖమ్మం | మంగళవారం ఫిబ్రవరి 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# నలుగురిపైనే అందరి దృష్టి !

## ఈ సారైనా కులగణనలో పాల్గొంటారా?

- సర్వే అధికారులకు వివరాలు అందిస్తారా?
- తొలిదఫాలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్, డీకే అరుణ
- మిగతా చోట్ల పలువురు లీడర్ల కూడా వివరాలివ్వలే
- ఈ నెల 28 వరకు మరో మారు ప్రత్యేకంగా సర్వే



హైదరాబాద్: కులగణనలో పాల్గొనని 3,56,323 కుటుంబాలు, 16 లక్షల మంది కోసం ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసింది. ఆ నంబర్ కు కాల్ చేస్తే ఎన్యూమరేటర్లు వచ్చి వివరాలు స్వీకరిస్తారని తెలిపింది. దీంతోపాటు న్లైన్ లో నమోదు చేసుకునేందుకు వెబ్ సైట్ కూడా ఏర్పాటు చేసింది. కులగణన సర్వేలో ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు పాల్గొనలేదు. వీళ్లు ఈ సారైనా తమ వివరాలు ఇస్తారా..? లేదా..? అన్నది ఆసక్తికరంగా మారింది. వీళ్లందరిలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, డీకే అరుణపైనే అందరి దృష్టి నెలకొంది. కులగణనపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే సమయంలో ఎన్యూమరేటర్లకు వివరాలు

వివరాలు 2లో..



# రేషన్ కార్డుల జారీ స్టార్ట్ చేయండి

## కోడ్ లేని జిల్లాల్లో కొత్త కార్డులివ్వండి

ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు
మళ్లీ అప్లయ్ చేయకుండా చూడాలె
కొత్త కార్డుల డిజైన్లు పరిశీలించిన సీఎం

వివరాలు 2లో..

### ఉగాది నుంచి సన్నబియ్యం



- రేషన్ షాపులు, అంగన్ వాడీలు, హాస్టళ్లకు ఇవ్వాలి
- ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం
- ఇప్పటికే 5 లక్షల మెట్రిక్ టన్నులను మిల్లర్ల నుంచి తీసుకున్న సర్కారు
- తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

### సాగు, తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

- రానున్న 3 నెలలు కీలకం.. సమర్థంగా పనిచేయాలి
- నీటిపారుదలశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- టెలిమెట్రీల ఏర్పాటుతో కృష్ణా జలాల అక్రమ తరలింపును అడ్డుకోవాలని ఆదేశం



# ఏపీ ఎక్కువ నీటిని తీసుకెళ్తుంది.. అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే



శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తీసుకెళ్తుందని.. అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానం అమలు చేయాలని సూచించారు రేవంత్. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు

వివరాలు 2లో..

# ‘జీబీఎస్’పై ఆందోళన వద్దు



అమరావతి: గులియన్ బారీ-సింద్రోమ్(జీబీఎస్) వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో అలాంటి ప్లాట్లు ఎవరు కొనొద్దు

- హైదరాబాద్ పరిసరాల్లో ఫామ్ ప్లాట్ల కొనుగోలుపై హైడ్రా కమిషనర్ కీలక సూచన
- అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇబ్బందిపడాల్సి వస్తుందని హెచ్చరిక
- ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందన్న రంగనాథ్
- లక్ష్మీగూడలో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ చేసి అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని వెల్లడి



ఫార్మ్ ప్లాట్లు పేరిట అనుమతి లేని లే ఔట్లు అనుమతి లేని లే ఔట్లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడొద్దని హైడ్రా సూచించింది. నగర శివార్లలో ఫార్మ్ ప్లాట్ల పేరిట అమ్మకాలు జరుగుతున్నాయని.. వీటిని కొన్న వారు తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఫార్మ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేదం ఉన్నప్పటికీ..

వివరాలు 2లో..

# ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ ఉండాలి


- బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి
- గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు జమ కావాలి
- సీఎం చంద్రబాబు ఆదేశం



ఆర్టీసీ బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని, దీన్ని సరిదిద్దాలని సూచించారు. ఉండవల్లిలోని నివాసంలో దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసీ సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజాస్పందనపై సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. ‘ప్రతి శాఖ గాడిన పడాలి. ప్రజలకందించే సేవల్లో స్పష్టమైన

వివరాలు 2లో..

# జనసేన ఆవిర్భావ వేడుకలపై కీలక నిర్ణయం




- మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు
- పవన్ ప్రతిపాదన మేరకు నిర్ణయం
- జనసేన ఘన విజయం తర్వాత తొలి ఆవార్భావ వేడుకలు

వివరాలు 2లో..

# కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ముగ్గురి మృతి



నారాకోడూరు: గుంటూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. నారాకోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో

వివరాలు 2లో..

# సాంకేతిక ఆధారాలపై దృష్టి

- విశాఖలో సత్యవర్ధన్‌ను ఉంచిన ఫ్లాట్, హెూటల్లో సీసీ ఫుటేజీ స్వాధీనం
- వంశీ కస్టడీ కోసం పోలీసుల పిటిషన్
- బెయిల్, ఇంటి భోజనం కోసం వంశీ పిటిషన్లు
- ఆయనతో జగన్ ములాఖత్



అపహరణ, దాడి కేసులో వైకాపా నేత వల్లభనేని వంశీకి వ్యతిరేకంగా పోలీసులు బలమైన సాక్ష్యాలు సేకరిస్తున్నారు. సాంకేతిక ఆధారాలన్నీ పక్కాగా తీసుకుంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ రాయదుర్గంలో వంశీ నివసిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ వద్ద సీసీ కెమెరాల్లో ఫుటేజీని తీసుకున్నారు. ఇందులో పలు కీలక ఆధారాలు లభించాయి. సత్యవర్ధన్‌ను విశాఖకు తీసుకెళ్లి తొలుత చేబ్రోలు శ్రీనుకు చెందిన ఫ్లాట్‌లో ఉంచారు. అనంతరం హెూటల్‌కు తరలించారు.

వివరాలు 2లో..

# జడ్జి సమక్షంలో పందెం కోళ్లకు వేలం... భారీ ధర పలికిన కోళ్లు

- మొయినాబాద్ ఫామ్ హౌస్ లో కోడి పందేలు
- పందెంరాయుళ్లను, కోళ్లను పట్టుకున్న పోలీసులు
- పట్టుకున్న కోళ్లకు రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో వేలంపాట

వివరాలు 2లో..



# కేసీఆర్.. తెలంగాణ కారణజన్ముడు

- తెలంగాణ భవన్ లో ఘనంగా కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు
- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్న కేటీఆర్
- ఆయనను మళ్లీ సీఎం చేసేందుకు గట్టిగా పనిచేద్దామని పిలుపు

వివరాలు 2లో..



# కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి

కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించారు.కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారితో పాటు తమ రేషన్ కార్డులో కొత్తగా సభ్యులను చేర్చేందుకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

**ఉగాది నుంచి సన్నబియ్యం**

ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలు సంక్షేమ హాస్టల్‌లకు సన్నబియ్యం ఇవ్వాలంటే నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్, సివిల్ సప్లై శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏడాదికి 24 లక్షల టన్నుల బియ్యం అవసరం ఉంటుందని, ఇప్పటి వరకు 5 లక్షల టన్నుల సన్నబియ్యం మిల్లర్ల నుంచి తీసుకున్నామని చెప్పారు. ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాకు రాష్ట్రంలో సేకరించిన బియ్యం సరిపోయే అవకాశం లేదని, కొంత షార్టేజ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ఉగాది నుంచి కచ్చితంగా సన్నబియ్యం అందించాలని ఆదేశించారు.

**సాగు, తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు**

రాష్ట్రంలో రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగు నీరు, విద్యుత్తు అవసరాలు గణనీయంగా పెరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు, తాగు అవసరాలకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సోమవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సీఎం సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులకు అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు.

**కలెక్టర్లకు మార్గనిర్దేశం**

ప్రజలకు ఇబ్బంది లేకుండా సాగు, తాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం సూచించారు. నాగార్జునసాగర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల కింద సాగయ్యే పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు.. నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని నిర్దేశించారు. ప్రాజెక్టుల నుంచి ఆయకట్టుకు సాగునీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని పేర్కొన్నారు. కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

నీటిపారుదలశాఖ అధికారుల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్. చిత్రంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇతర అధికారులు

**వెంటనే టెలిమెట్రీల ఏర్పాటు..**

శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు కృష్ణా పరీవాహకంలో టెలిమెట్రీ వ్యవస్థ ఏర్పాటే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. ఆ పరికరాల ఏర్పాటుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే ఆ వ్యవస్థ అమలు కోసం కృష్ణా బోర్డుకు లేఖ రాయాలని సీఎం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నదీ జలాల్లో వాటాల పంపిణీ, వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జలసంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కన్నా ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏకపక్షంగా నీటి తరలింపుపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# ‘జీబీఎస్’పై ఆందోళన వద్దు

- మొదటి పేజి తరువాయి

జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. “రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వాపరాలను పరిశీలించి.. ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించాం. ఎప్పటికప్పుడు పరిస్థితులపై సమీక్షిస్తున్నాం. రాష్ట్రంలో జీబీఎస్ బాధితులకు అందించేందుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుంది.“రాష్ట్ర వ్యాప్తంగా ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నాం. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖ జీజీహెచ్‌లలో 749 ఇంజెక్షన్లు ఉన్నాయి. అదనంగా మరో 469 ఇంజెక్షన్లు ఉన్నాయి. వీటిలో 425 ఇంజెక్షన్లను లభ్యత లేని ఇతర జీజీహెచ్‌లకు తరలిస్తున్నాం. అవసరం మేరకు అదనంగా ఈ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తాం. ఈ వ్యాధి బారిన పడినవారికి చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.“ఒక్కో ఇంజెక్షన్ ధర రూ.20వేలు చొప్పున ఉంటుంది. అలాంటివి రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాలి. మొత్తంగా ఐదు రోజుల పాటు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోంది” అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# సాంకేతిక ఆధారాలపై దృష్టి

- మొదటి పేజి తరువాయి

ఈ రెండుచోట్ల సీసీ కెమెరాల్లో వంశీ అనుచరులు సత్యవర్ధన్‌ను తీసుకెళ్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. వీటిని విజయవాడ నుంచి వెళ్లిన బృందం స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ప్రధాన నిందితుడు వంశీని 10 రోజులు తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసుకు సంబంధించి చాలా విషయాలు వెలికితీయాల్సి ఉందని, చాలా మంది నిందితులు దొరకలేదని ఆ పిటిషన్‌లో వివరించారు. పిటిషన్‌లో సాంకేతిక దోషాలున్నాయని న్యాయాధికారి చెప్పడంతో వెనక్కి తీసుకుని, మళ్లీ దాఖలు చేశారు. అనంతరం ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేయాలని న్యాయాధికారి ఆదేశించారు. కేసు నాలుగో ఏసీజేఎం కోర్టు నుంచి ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టుకు సోమవారం బదిలీ అయింది.

**బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్**

వంశీ తరఫు న్యాయవాదులు సోమవారం ఎస్సీ, ఎస్టీ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఎవరినీ బెదిరించాల్సిన అవసరం లేదని.. రాజకీయ, వ్యక్తిగత కక్షతో ప్రభుత్వం కేసు పెట్టి, అరెస్టు చేసిందని పిటిషన్‌లో వంశీ పేర్కొన్నారు. అనారోగ్య కారణాల దృష్ట్యా కారాగారంలోని ఆహారం బదులుగా ఇంటి భోజనం అనుమతించాలని, వెన్నునొప్పి కారణంగా బెడ్ సౌకర్యం కల్పించాలని వంశీ మరో పిటిషన్ వేశారు. ఇది మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

**న్యాయాధికారి ఎదుట సత్యవర్ధన్ వాంగ్మూలం**

బాధితుడు సత్యవర్ధన్ స్టేట్‌మెంట్‌ను పటమట పోలీసులు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అప్పారావు ఎదుట నమోదు చేయించారు. కోర్టు హాలు నుంచి అందరినీ బయటకు పంపి, సత్యవర్ధన్‌తో మాట్లాడి నమోదు చేసుకున్నారు. పోలీసులు ఆయన్ను మీడియా కంటపడకుండా కోర్టుకు తీసుకొచ్చి, అంతే గోప్యంగా తిరిగి పంపించారు. వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి.. ములాఖత్‌లో వంశీని కలిసేందుకు మంగళవారం ఉదయం జిల్లా జైలుకు రానున్నారు.

**దాడి కేసులో ముందస్తు బెయిలివ్వండి**

**హైకోర్టులో వంశీ పిటిషన్**

దాడి ఘటనలో స్థిరాస్థి వ్యాపారి, గన్నవరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాసరనేని వెంకట పాండురంగారావు (రంగబాబు) ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గన్నవరం పోలీసులు 2024 జనవరి 21న నమోదు

చేసిన కేసులో ముందస్తు బెయిలు ఇప్పించాలని వైకాపా నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ సోమవారం హైకోర్టులో వ్యాజ్యం వేశారు. పాండురంగారావుపై దాడి ఘటనతో తనకు సంబంధం లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించాలని ఫిర్యాదుదారు పోలీసు ఉన్నతాధికారులను కోరారని, రాజకీయ కారణాలతో తనను ఈ కేసులో ఇరికించే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని ముందస్తు బెయిలు ఇవ్వాలని అభ్యర్థించారు.

# ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ ఉండాలి

- మొదటి పేజి తరువాయి

మార్పు కనిపించాలి. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్‌పై కేవలం చర్చించడమే కాదు. పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలి. అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలి. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తా. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులిస్తాం. వెనుకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలి’ అని సూచించారు.

**ఎక్కువ ఫిర్యాదులొస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు....**

‘దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్ధిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సీఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే వాటిని డెలవరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలి. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. సిలిండర్ డెలవరీ అయిన 48 గంటల్లో డబ్బు ఖాతాకి జమ కావడం లేదని కొంతమంది ఫిర్యాదులొచ్చాయని, దీనికి కారణాలు విశ్లేషించి సాంకేతికంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించాలి’ అని అన్నారు. రేషన్ పంపిణీలో అవినీతి ఉండకూడదు...గ్రామాల్లోని 5,859 చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ తీసుకున్నారు. ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని సీఎం సూచించారు. రేషన్ సరకుల పంపిణీలో ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సీఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ఇంటింటికీ సరఫరాపై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారించాలని ఆదేశించారు. ‘ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తోంది. దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, స్థాయిల్లో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలి. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని, ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్‌ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలి’ అని సీఎం సూచించారు.

# ఏపీ ఎక్కువ నీటిని తీసుకెళ్తుంది.. అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే

- మొదటి పేజి తరువాయి

రావటం లేదన్నారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన ఖర్చంతా ప్రభుత్వం భరిస్తుంది.. వెంటనే టెలిమెట్రీ విధానం అమలు చేయాలని సూచించారు.ఈ విషయంపై కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు రేవంత్.

మంత్రి ఉత్తమ్ తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ... నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘానిదేనన్నారు రేవంత్. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు . రాష్ట్రంలోని పలు ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు రేవంత్.ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు రేవంత్.నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు సీఎం రేవంత్.

## కేసీఆర్.. తెలంగాణ కారణజన్ముడు

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. 71 కిలోల భారీ కేక్ ను మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు కట్ చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు.

తెలంగాణ జాతికి మాజీ సీఎం కేసీఆర్ హీరో. తెలంగాణ కారణజన్ముడు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు. కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసేందుకు మనం కూడా అంతే గట్టిగా పనిచేద్దాం. రానున్న మూడున్నరేళ్లు 60 లక్షల గులాబీ దండు. ఇదే లక్ష్యంతో ముందుకెళ్లాలి. అని కేటీఆర్ అన్నారు.

## జడ్జి సమక్షంలో పందెం కోళ్లకు వేలం...
## భారీ ధర పలికిన కోళ్లు

- మొదటి పేజి తరువాయి

వేలం నిర్వహించారు. జడ్జి సమక్షంలో పందెంకోళ్ల వేలం జరిగింది. ఉప్పరపల్లి కోర్టు ఆదేశాల మేరకు వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో 16 మంది అడ్వొకేట్లు, 57 మంది పౌరులు పాల్గొన్నారు. ఇటీవల పట్టుబడ్డ పందెంరాయుళ్లు కూడా వేలంలో పాల్గొనడం గమనార్హం. 10 కోళ్లను ఒక స్లాట్ గా చేసి వేలం నిర్వహించారు. 10 కోళ్ల స్లాట్ ను శ్రీనివాస్ అనే వ్యక్తి రూ. 2,50,000కు కొనుగోలు చేశారు. రూ. 50 వేల నుంచి వేలంపాట మొదలయింది. మొత్తం 84 కోళ్లకు వేలంపాట నిర్వహిస్తున్నారు. వేలంపాట ఇంకా కొనసాగుతోంది.

## జడ్జి సమక్షంలో పందెం కోళ్లకు వేలం...
## భారీ ధర పలికిన కోళ్లు

హైదరాబాద్ నగర శివారులోని మెయినాబాద్ లో కోడిపందేలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్ పై పోలీసులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పందెంరాయుళ్లతో పాటు పందెంకోళ్లను పోలీసులు పట్టుకు న్నారు. ఫామ్ హౌస్ లో పట్టుకున్న పందెంకోళ్లను ఈరోజు వేలం వేశారు. రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది

## జనసేన ఆవిర్భావ వేడుకలపై కీలక నిర్ణయం

జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది.

సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిర్భావ సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## నలుగురిపైనే అందరి దృష్టి !

- మొదటి పేజి తరువాయి

ఇవ్వొద్దని అప్పుడు రేవంత్ రెడ్డి చెప్పారని, తాము అదే అవలంబించామని సమర్థించుకున్నారు.

దీనికి కౌంటర్ గా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వేలో పాల్గొనని సభ్యులకు అసెంబ్లీలో ఈ అంశంపై మాట్లాడే అర్హత లేదన్నారు. దీనిపై వాడి వేడి చర్చ జరిగిన తర్వాత సాక్షాత్తూ ముఖ్యమంత్రే సర్వేలో పాల్గొనని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వివరాలను ప్రకటించారు. భూముల వివరాలు అడిగినందుకే భయపడి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సర్వేలో పాల్గొనలేదని ఎద్దేవా చేశారు. ఈ కులగణన సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 3.54 కోట్ల మంది పాల్గొన్నారని, చాలా మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు భూముల వివరాలు ఇచ్చారని.. కానీ కొందరు మాత్రమే ఇవ్వలేదని తెలిపారు. దీనిపై బీసీ సంఘాల నుంచి కూడ అభ్యంతరాలు తలెత్తడంతో మరో అవకాశం ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది ఈ మేరకు నిన్నటి నుంచి సర్వేను ప్రారంభించింది. ఇప్పుడైనా ఈ నేతలు పాల్గొంటారా..? లేదా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

## కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ముగ్గురి మృతి

- మొదటి పేజి తరువాయి

ముగ్గురు మహిళలు మృతిచెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల్లో అరుణకుమారి, నాంచారమ్మ, సీతారావమ్మ ఉన్నారు. వీరిది చేబ్రోలు మండలం సుద్దపల్లి. తీవ్రంగా గాయపడిన మహిళను గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు

## హైదరాబాద్‌లో అలాంటి ప్లాట్లు ఎవరు కొనొద్దు

- మొదటి పేజి తరువాయి

కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నాయని హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం, లక్ష్మిగూడ విలేజ్ సర్వే నంబరు 50 లోని 1.02 ఎకరాల్లో ఫార్మ్ ప్లాట్ల పేరిట లే ఔట్ వేసి అమ్మేస్తున్నారని ఫిబ్రవరి 17న రం హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులందాయి. ప్రజావాణిలో పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు నగర ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, తెలంగాణ పంచాయత్ రాజ్ యాక్ట్ 2018లో పొందు పరిచిన విధంగా ఎక్కడా ఫార్మ్ ప్లాట్లు అమ్మడానికి లేదనిపేర్కొన్నారు. ఫార్మ్ ల్యాండ్ అంటే 2 వేల చదరపు మీటర్లు, లేదా 20 గుంటల స్థలం ఉండాలని, ప్రభుత్వం గతంలోనే నిర్దేశించిందని చెప్పారు. ఈ మేరకు ఫార్మ్ ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయరాదని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ఆదేశాలు కూడా ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. జీవో నంబరు 131 ప్రకారం 31.8.2020 తర్వాత వెలసిన అనాథరైజ్డ్ లే ఔట్లలో ప్లాట్లలో ఇల్లు నిర్మించడానికి ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని అందరూ గమనించాలన్నారు. నగర పరిధిలో హెచ్ ఎండీఏ నిబంధనల ప్రకారం 10 శాతం పార్కులకోసం, 30 శాతం రహదారుల కోసం స్థలాలను కేటాయించాల్సి ఉన్నా ఎక్కడా ఆ నిబంధనలను కూడా పాటించడంలేదని ఫిర్యాదుదారులు హైడ్రాకు నివేదించారు.

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?

బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజున ప్రత్యేక పూజలు



**సీకే న్యూస్ ప్రతినిధి (దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17**
భారత రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలోని ఏ కులపోతులమ్మ తల్లి ఆలయంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అశ్వరావుపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ పూజలు వృక్ష అర్చన కార్యక్రమం జరిగింది . వృక్ష అర్చన కార్యక్రమం సందర్భంగా 30 మొక్కలను నాటారు . కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ సున్నం రాము , పర్వతనేని ప్రభాకర్ రావు , నరుకుల్లా రాఘవరావు, దొడ్డ శ్రీరామమూర్తి , బాల శీను, సోయం శీను , వెంపటి భారత్ , కోరం రాజు , వాడపల్లి యేసు , గండికోట లక్ష్మణరావు , బూరుగు పుల్లారావు , సోయం రాజాబాబు , కస్తాల మూర్తి , చంద్రు భాస్కర్ , తిరుమల నాగబాబు , తంగెలముడి పోలయ్య , గాలి ప్రతి , సాంబయ్య , తేజ , తదితరులు పాల్గొన్నారు .

## తాకట్టు పెట్టిన భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న బాబాయ్

- వికలాంగుడి ఆవేదన నా భూమిని నాకు ఇప్పించండి



**సీకే న్యూస్ ప్రతినిధి దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**దమ్మపేట మండలంలో రక్తసంబంధానికి విలువ లేని విధంగా ఒక అ అమానవీయ చోటుచేసుకుంది . ఇది సొంత అన్నదమ్ముల మధ్య చోటు చేసుకున్న సంఘటన అన్నకి కుటుంబ అవసరాల నిమిత్తం తనకున్న రెండు ఎకరాల 32 కుంటల భూమిని సొంత తమ్ముడూ తాకట్టు పెట్టాడు . తాకట్టు పెట్టిన అన్నా కొంతకాలం తరువాత అనారోగ్యం తో మరణించడం తో ఆ భూమి తనకి అన్న అమ్మేడనే విధంగా అగ్రిమెంట్ పత్రం స్టాంపు పేపర్లు ప్రాంసరీ నోట్లు మార్చి అన్న కుమారుడైన వికలాంగుడు యువకుడు దారా సత్యనారాయణ (అలియాస్ భాష) నుండి ఆ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలకు బాబాయి వడి కడుతున్నాడని భాష ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు . వికలాంగుడైన భాష నా తండ్రి తాకట్టు పెట్టిన భూమి ద్వారా తీసుకున్న డబ్బుకు పూర్తిగా బాకీ తీరిపోయే విధంగా దమ్మపేట బాలాజీ థియేటర్ వెనకాల 430 గజాల స్థలాన్ని తన బాబాయ్ కి ఇచ్చినట్టు చెబుతున్నాడు . ఈ అగ్రిమెంట్ యొక్క కాగితాలను కూడా తన బాబాయి కే ఇచ్చినట్లు చెప్పాడు . కానీ బాబాయి ఆ కాగితాలను తీసుకున్నాడు కానీ అప్పు జమ చెయ్యలేదు భూమిని కూడా స్వాధీనం చేసుకున్నాడు . తిరిగి తన తండ్రి తాకట్టు పెట్టిన రెండు ఎకరాల 32 కుంటల భూమిని కూడా దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు . గిరిజన ప్రాంతంలో ఆ భూమిని రెవెన్యూ అధికారుల సహాయంతో రికార్డు మార్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు . ఇటీవల తన తండ్రి తాకట్టు పెట్టిన పెద్ద గొల్లగూడెం రెవిన్యూ మోజాలోని సర్వే నెంబర్లు 163/4 160/4 159/2 212/ఆ 2 32 కుంటల భూమిని ఉన్నది . ఆ భూమిని స్వాధీనం చేసుకునే అందుకు ప్రయత్నంలో భాగముగా ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం చేశాడని ఆరోపించారు . తన బాబాయి ద్వారా అనేక బెదిరింపు ప్రయత్నాలు వస్తున్నాయని . వికలాంగుడైన భాష తన తండ్రి ద్వారా సంక్రమించిన 2 32 భూమి తన బాబాయి పేరు మీద రికార్డ్ మారుతుందేమోనని భయపడుతున్నాడు .కానీ గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల మధ్య భూపదలాయింపులు ఏమి ఉండవు . వారసులకు మాత్రమే భూమి సంక్రమిస్తుంది . అన్నకు తమ్ముడు వారసుడు కాదు కుమారుడే వారసుడు . భాష భయపడుతున్న దాంట్లో ఎటువంటి వాస్తవాలు లేవు .

## డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్**



**సీకే న్యూస్ ఫిబ్రవరి 17 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం ప్రచారంలో భాగంగా, మండల కేంద్రంలోని సెయింట్ మ్యాథ్యూస్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, జీవ పరిణామం అనేది ఒక నిరంతర క్రమం.పదార్థ నిత్య చలనంలో , నిత్య పరిణామం లో అది అంతర్భాగం.ఈ భూమి, గ్రహాలు కూడా పదార్థ చలనంలో భాగంగా ఏర్పడినవే .భూమి మీద నిర్జీవ పదార్థం నుండి ప్రాథమిక జీవులు,వాటి నుండి ఉన్నత జీవులు, ఆ ఉన్నత జీవుల నుండి మరింత ఉన్నత జీవులు ఇలా పరిణామం, చెంది నేడు ప్రపంచంలో మనకు కనిపిస్తున్న జీవవైవిద్యం ఏర్పడింది అన్నారు.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

- జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్
- ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు



**సి కె న్యూస్ ప్రతినిధి శ్రీ దేవి, ఖమ్మం ఫిబ్రవరి 17 :** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు .

మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు.

ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,** జూలూరుపాడు మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు కేక్ తినిపించిన బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు లాంగ్ లీవ్ కెసిఆర్ అంటు నినాదాలతో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినారు తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి, జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో సాయిబాబా గుడి ఆలయంలో కేసీఆర్ పేరు మీద ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు యల్లంకి సత్య నారాయణ నివాసం వద్ద ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు, బిఆర్ఎస్ పార్టీ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి నాటడం జరిగింది, నూతన క్యాలెండర్ న్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలతో ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లు, రెడ్డిబోయిన రాము, భూక్యా జోహార్ లాల్, మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, మాజీ ఎంపీటీసీలు వాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఈసాల వేంకటేశ్వర్లు, భూక్యా రాములు, బాణోత్ హరిలాల్, వాంకుడోత్ వెంకన్న, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్ధిబోయిన పుల్లారావు, బాణోత్ శంకర్, బాణోత్ చందర్, బానోత్ బిక్కు, తాళ్లూరి రామారావు, పుల్లయ్య, హనుమంతు, శేషగిరి తదితర పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్న హాజరైనారు

## ఎటపాక మండల సమస్యలు ఎమ్మెల్యేకి వివరించిన మారాసు గంగాధర్.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం లో ఎటపాక మండలం లో గల రోడ్ల సమస్యలు, విద్యుత్ సమస్యలు , సీసీ రోడ్డు సమస్యలు, త్రాగునీటి సమస్యలు ,విద్యుత్ స్తంభాల సమస్యలు గ్యాస్ సబ్సిడీ , సమస్యలు గురించి చర్చించడం జరిగింది ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సమస్యలన్నిటికీ సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు ఈ య్నొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య గారు, రంపచోడవరం మండల అధ్యక్షులు పిఆర్పి శ్రీను, లీగల్ సెల్లు కాకి స్వామి, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, ఉపాధ్యక్షులు మోలా సతీష్, గోవింద వెంకట్, జనసేన పార్టీ వీర మహిళ సత్య నారాయణమ్మ కార్యదర్శి ఎన్.కార్తీక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకన్న బాబు, రఘు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ అంటే కేవలం పేరు మాత్రమే కాదు..

- తెలంగాణ ప్రజల గుండె చప్పుడు.
- ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి.
- నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62ఏళ్ల కలను సాకారం చేసిన ధీరుడు.
- సాగునీరు, తాగ నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడు కేసీఆర్.
- కొత్తగూడెం తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి.
- ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 71వ పుట్టిన రోజు శుభాకాంక్షలు.
- లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ మారుమోగిన నినాదాలు..
- బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఇంటి వద్ద మొక్కలు నాటిన సీతాలక్ష్మి.
- కేక్ కట్ చేయడంతో పాటు పండ్లు పంపిణీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,** కేసీఆర్ అంటే కేవలం పేరు మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల గుండె చప్పుడని, కేసిఆర్ అంటే తెలంగాణ భావోద్వేగం, అభిరుచి, ప్రజా ఉద్యమం, ఆత్మగౌరవ పోరాటం అని, ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి నిలిచిపోతుందని, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62ఏళ్ల కలను సాకారం చేసిన ధీరుడు కేసీఆర్ అని,సాగునీరు, తాగ నీరు కష్టాలను తొలగించిన అపర భగీరధుడు కేసీఆర్ అని కొత్తగూడెం తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త మూడు మొక్కలు నాటారు. వీటితో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ కార్యాలయంలో 71 మొక్కలు నటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాపు సీతాలక్ష్మి ఇంటి వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె మొక్కలు నాటారు. దీనిలో భాగంగా కేక్ కట్ చేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ సాధకుడు ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాల తో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థిరస్థాయిగా ఉంటాడని, గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సాధించిన కేసీఆర్ ఇది కేవలం పేరు మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని నిరూపించిన బలమైన ఉద్యమనేత అన్నారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాదనుకున్న తెలంగాణను సాధించిన ఘనుడిగా ఆయన పేరును చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా లిఖించుకున్నారన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా తన ప్రాణాల్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సొంతం చేసుకున్నారని, అదే స్ఫూర్తి, అదే పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణకు రెండు సార్లు ముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహించి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా తెలంగాణను అభివృద్ధిలో, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల రూపకల్పనతో తనదైన ముద్రవేసుకున్నారన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటేనే కేసీఆర్ అనేలా ఎక్కువ కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన నేతగా, కొత్త రాష్ట్రానికి తొలి ముఖ్య మంత్రిగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కట్టించి రాష్ట్ర ప్రజలకు సాగునీరు, తాగు నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడిగా పేరు గడించారన్నారు. లాంగ్ లివ్ కేసీఆర్ అంటూ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, లచ్చిరామ్, శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రసాద్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, జయరామ్, కుమారుడు చౌహాన్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, ఖాజా, సురిబాబు, జయరాజు, నరసయ్య, టైలరన శ్రీను, వందలాది మంది మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉన్నతి కి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు.

- ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి.
- లక్ష్యాల సాధన లో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి.
- క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందు కోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారుల తో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటు లో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహద పడవచ్చన్నారు.

ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం (సీపీపీ) మనోహర్, జీఎం (మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దహనమైన పూరి గుడిసె ను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**
పినపాక మండలం సీతంపేట గ్రామం ఎస్సీ కాలనీలో ఈ నేల 14 తారీఖున పూస వెంకటేష్ పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దహనమైనది ప్రమాదం జరిగిన రోజు ఎమ్మెల్యే పాయం హైదరాబాదు లో ఉన్న కారణంగా రాలేకపోయారు సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన పూస వెంకట్ పూరి గుడిసెను పరిశీలించి ప్రమాదం జరిగిన సంఘటనను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఇందిరమ్మ ఇల్లును కల్పిస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన భానోత్ శీను.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని రేగా యూత్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం రాజీవ్ నగర్ కాలనీ సత్యసాయి స్కూల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి నపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని ముందుగా కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కటింగ్ నిర్వహించారు. అటు పిమ్మట రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు వారితోపాటు సుమారుగా 100 మంది యువకులు కెసిఆర్ జన్మదిన సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగినది.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడంలో కె సి ఆర్ ముందుండి నడిపించి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగినదని. కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాలు పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని దానిలో ఎటువంటి సందేహం లేదు అని వారు ఈ సందర్భంగా అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి పోతుందని వారు అన్నారు. ఆ భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు కెసిఆర్ కి ఎల్లవేళలా ఉంటాయని వారు అన్నారు. ఈ సందర్భంగా రేగా యూత్ రేఖ కాంతారావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్, పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు పోయం నరేందర్, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు,బొల్లు సాంబశివరావు, బిట్ర సాయిబాబా,వోలదా సాలయ్య, పూర్ణ,లక్ష్మి రెడ్డి,బొబ్బిలి,కనకాచారి గూగుల్లో అశోక్ కృష్ణ, చెరికాని శివ, ఎక్స్ ఎంపిటిసి వెంకటరమణ పంగి సురేష్, చరణ్, మిట్ట కంటే సురేందర్ రెడ్డి, అలీమ్ పాషా,సూది పాక ఈశ్వర్, సాయి, వంశీ, సాయి, శ్రీను, నాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది అని తెలిపారు.

# 19న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**బంజారా కుటుంబాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన ఐక్య వేదిక సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి వేడుకలను 19న లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్డు హరిత హెటల్లో నిర్వహించేందుకు నిర్ణయం జరిగిందని తెలిపారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం తమ సహకారం అందించనుంది, నియోజకవర్గ పరిధిలోని బంజారా కుటుంబాలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్తోపాటు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్మిక్రమంలో పాల్గొంటారని సాబీర్ పాషా తెలిపారు.

# భద్రాచలంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..

- పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు...
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 17,** తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తొలుత అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం అభయాంజనేయ స్వామి పార్కులో వృక్షార్చన కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు..

శాంతి నగర్ కాలనీలో ఉన్నటువంటి బ్రేస్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఉన్నంత కాలం కేసీఆర్ అని పేరు ఉంటుందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో తెలంగాణ దూసుకుపోయిందని నేటి రేవంత్ రెడ్డి పాలనకి కెసిఆర్ పాలనకు తేడా స్పష్టంగా అర్థం అవుతుందని ప్రజలు మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని అన్నారు...

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్,కోలా రాజు,గుంజా ఏడుకొండలు, కాపుల సూరిబాబు, తూతీగ ప్రకాష్ అంబటికర్ర కృష్ణ, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, యువజన నాయకులు బద్దీ బాబి మురలా డానియల్ ప్రదీప్,కొలిపాక శివ,చిట్టిమల్ల అనిల్, రావూరి రవికిరణ్,గఫూర్, ప్రసాద్,అప్పారావు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, ప్రసాద్, రాఘవ, మహిళా నాయకురాలు కావూరి సీతామహా లక్ష్మి, పూజల లక్ష్మీ, ప్రియాంక, స్రవంతి, రాణి తదితరులు పాల్గొన్నారు..

# ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 17,** పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం మరియు పాఠశాలల్లో చేపడుతున్న విద్యుకరణ పనులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 మరుగుదొడ్ల మరమ్మత్తులు రేపటి లాగా పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బట్టలు ఆరబట్టేందుకు గాను ఏర్పాటుచేసిన పైప్ ఫిట్టింగ్ మరియు తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని బెడ్లు అందుబాటులోకి వచ్చినవి,ఇంకా ఎన్ని రావలసి ఉన్నది అని ఆరా తీశారు. విద్యార్థుల అందరికీ సరిపడా బెడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్రు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలోని వాజేడు బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ జన్మదినం వేడుకల్లో వాజేడు మండల మాజీ ఎంపీపీ గొంది స్వరూప మండల కో ఆప్షన్ సభ్యులుసభ్యులు షేక్ నిజాముద్దీన్ వాజేడు నాగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కల్లూరి సతీష్ మండల యూత్ నాయకులు భువనగిరి సాయికుమార్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు తల్లడి వెంకటేశ్వర్లు బిఆర్ ఎస్ పార్టీ బీసీ సంఘం నాయకులు చిరుమర్తి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కుర్సం రాంబాబు బోదేబోయేన రామన్న అట్టం రఘుపతి యాలం సర్వేశ్వరరావు తాటి గోవర్ధన్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# బిసీ సెల్ మండల్ అధ్యక్షులను పరామర్శించిన మాజీ పిఏసిఎస్ చైర్మన్



**ఫిబ్రవరి, 17, (సీ కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, వారి తండ్రి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న, రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్, వెంగళరావు వారిని,వారి, కుటుంబాన్ని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, మండల్ జనరల్ సెక్రెటరీ,కొండి శ్రీనివాస్,కిసాన్ సెల్, అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జగన్ లాల్ గౌడ్,రవి పాల్గొన్నారు

# బాలికల వసతి గృహాలలో సమస్యలను పరిష్కరించాలి - పూజల లక్ష్మి.

దిశా ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల వసతి గృహాల సందర్శన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 17,**
బాలికల వసతి గృహాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం బాలికల వసతి గృహాలను దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థినిల తో మాట్లాడి పలు సమస్యలపై ఆయా వార్డెన్లకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ బాలికల వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సరేనా పర్యవేక్షణ లేని కారణం తోనే ఇటీవల బూర్గంపాడు మండలంలో ఒక విద్యార్థిని ఆచూకీ నేటి వరకు దొరకలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాలలో బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా ఎక్కువ సమయం చదువుకునే విధంగా వార్డెన్లు కృషి చేయాలని కోరారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలను సందర్శించి నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారం కోసం పోరాటాలను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులతో పాటు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

● అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: ఎస్సై కృష్ణ ప్రసాద్



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామంలో ఉన్నత అధికారుల మేరకు పేరూరు ఎస్సై జి. కృష్ణ ప్రసాద్ తన సిబ్బందితో పెట్రిలింగ్ లో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పేరూరు, రాంపూర్, భీమారం ఇసుక లోడింగ్ ప్రాంతాలను ఆకస్మికంకంగా తనికి చెయ్యగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఎస్సై అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలను మీడియాకు ఈ క్రింది విధంగా తెలియజేశారు. 1.తూనూరి చంటి తండ్రిపేరు ఆనంద రావు, వ%శ్రీశ్రీ% 34 సం.లు, గ్రా.పేరూరు, ట్రాక్టర్ నంబర్ %ఝా25+%1987, 2. ధాసరి రామయ్య తండ్రి పేరు పోషన్న 40 సం.లు, గ్రా.పేరూరు, ట్రాక్టర్ నంబర్ %ఝా28+% 0921, 3. కాకర్లపూ ప్రవీణ్ తండ్రి పేరు సుబ్బా రావు, 40 సం.లు, ని%శ్రీశ్రీ% చెరుకూరు , ట్రాక్టర్ నంబర్ %ఝా20 ాచీ% 3480 అను వారు తమ ట్రాక్టర్లలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వారిని పట్టుకుని వారి మీద ఎస్సై కృష్ణ ప్రసాద్ పేరూరు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు.

ఈ సంధర్భంగా ఎస్ఐ పేరూరు గారు మాట్లాడుతూ ఇక ముంధు ప్రభుత్వం నుండి అనుమతులు పొందకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారి పైన చట్ట రీత్యా తగు కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు .

## ముత్యాల గూడెంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




**సికె న్యూస్ ప్రతినిధి:**పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తాతామదుల పిలుపులో భాగంగా సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ కేక్ కట్ చేస్తూ ఒకరికి ఒకరు పంచుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల గూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేగోమ్మ మాజీ ఎంపీటీసీ ఊడుగు జ్యోతి వెంకటేశ్వర్లు. గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు. బొల్లి కొండ సత్యనారాయణ. తాటికొండ విరేష్. కుక్క సత్యం ,నల్లమోతు వెంకటేశ్వర్లు నల్లమోతు గురవయ్య ,మే కపో తుల వెంకట్ నారాయణ ,పేరెల్లి శ్రీను పేరెల్లి శ్యాంబాబు, పేరెల్లి శ్రీను, దండా శ్రీనివాసరావు ,జంగం బిక్షం ,తాటికొండ రాంప్రసాద్, పేరెల్లి మధు, వడ్డంపుడి శ్రీను, గోనె ఉప్పలయ్య ,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తెచ్చిన మహనీయుని జన్మదిన వేడుకలు ఘనంగా



**ఫిబ్రవరి 17 (సీకే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు చేగుంట బిఆర్ఎస్ పార్టీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, బిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుదే, ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి మహనీయుడు, తెలంగాణ స్థిర స్థాయిగ నిలిచిన మన మాజీ ముఖ్యమంత్రి, వారు తెలంగాణ వచ్చిన తర్వాత నిధులు నియామకాలు, అభివృద్ధి ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణని బంగారు తెలంగాణ గా దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపారు వారి జన్మదిన సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నారాయణరెడ్డి, మాజి జెడ్పిటిసి, ముధం శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు,అన్నం రవి, యూత్ నాయకులు, డిష్ రాజ్, వడియారం మాజీ సర్పంచ్, వడియారం మాజీ ఎంపిటిసి, మైనార్టీ అధ్యక్షులు, ఆలీ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి విద్యార్థి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 17,** అర్హులైన విద్యార్థులందరూ ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఇంటరన్ షిప్ ఎంపికైన విద్యార్థుల కు నెలవారీ భత్యం 5000 మరియు ఒకసారి 6000 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధి లో కనీసం ఆరు నెలలు ఉద్యోగ శిక్షణ మరియు వాస్తవ ప్రపంచ అనుభవాన్ని, అతి పరమైన వాణిజ్య నెట్వర్కను రూపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి, కుటుంబంలో ఎవ్వరూ ప్రభుత్వ ఉద్యోగై ఉండరాదని తెలిపారు. విద్యార్హతలు 10వ, 12వ, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లమా లేదా డిగ్రీ కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2023-24)లో కుటుంబ సంవత్సరాల ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు
%ట్ట్రజూం://జూఎఱఅత్వతీఅంష్ట్రఱజూ.ఎఝ.స్త్రశీఙ.ఱఅ%
ద్వారా మీ ఆసక్తుల ఆధారంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ ల ను ఎంచుకొని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. మీ పరిధిలోని యువత నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, స్వాతంత్రం పొందడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకు నేలా అందరూ ప్రోత్సహించాలని తెలిపారు. ఈ ఇంటరన్ షిప్ మొదటి




దశలో ఇప్పటికే 2.5 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించారని, రెండవ దశలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియ తేది 12-02-2025 నుండి 11-03-2025 వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారందరూ అద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ పథకం దరఖాస్తు కు సంబంధించి సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800116090 లేదా https://pminternship.mca.gov.in కు సంప్రదించగలరని కలెక్టర్ తెలిపారు.

ఈ క్రింది అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో పూర్తి దరఖాస్తు ప్రక్రియను వివరంగా పొందవచ్చు.
1)https://www.youtube.com/watch?vRCRUpP_wlVo0
2)https://www.youtube.com/watch?vRWrCEpQ6BzNU
3)https://www.youtube.com/watch?vRtWRODZVbhoE
4)https://www.youtube.com/watch?vR0VCbbGfEVbA

## మరణించిన సిఆర్పి ఉద్యోగులకు ఆర్ధికసాయం అందించిన చిన్నమాయిలు గోదావరి అంజి రెడ్డి



**ఫిబ్రవరి 17 (సి కె న్యూస్) చేగుంట:** చేగుంట మండలం కర్ణంపల్లి గ్రామ శివారులో ఆటో బైక్ ఢీకొని ఇద్దరు సిఆర్పి ఉద్యోగులు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ గోదావరి అంజి రెడ్డి వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని వారికి ఆర్థిక సహాయంగా చిరో 25000 రూపాయలు అందజేశారు, వారి కుటుంబాలకు ఎల్లవేళలా వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎలాంటి ప్రతిపాదనలు చేయలేద సిఆర్పి కుటుంబాలకు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఇద్దరు అధ్యక్షులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమల్లి గోదావరి అంజి రెడ్డి గారు జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ జిల్లా నాయకులు దొంతి ఎల్లారెడ్డి కర్ణం గణేష్ మండల్ నాయకులు కరంతోట్ హరిజన్ నాయక్ మండల నాయకులు జైల్ సింగ్ నాయక్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆపద సమయంలో రక్తదానం:ముస్లిం యూత్ సొసైటీ



**సి కే న్యూస్ యర్రగొండపాలెం ఫిబ్రవరి17:**ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణ ఇందిరానగర్ దివ్యాంగురాలైన వరగాని. ఉషశ్రీ అనే మహిళకు రక్తహీనత కారణంగా పట్టణ రవీంద్ర, ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ని సంప్రదించడం జరిగింది.వెంటనే స్పందించిన ఇస్మాయిల్ షేక్ మహమ్మద్ ఖాసిం పీరా అనే ప్రైవేటు ఉద్యోగి చేత ఓ పాజిటివ్ బ్లడ్ మొత్తం దానం చేయించి ప్రాణదానం చేయించారు. వాట్సాప్ లో పెట్టిన మెసేజ్ చూసి వెంటనే స్పందించి రక్తదానం చేసిన మహమ్మద్ ఖాసిం పీరాను డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శాలవాతో సత్కరించి మెమొంటో బహుకరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నే రవీంద్ర,డాక్టర్ షేక్ ఇస్మాయిల్,పాత్రికేయులు వరగాని ప్రకాష్ ,షేర్ చోటు షేక్ షరీఫ్,సయ్యద్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రత కట్టుదిట్టం

**సి కే న్యూస్ సుండిపెంట ఫిబ్రవరి 17:**నంద్యాల జిల్లా శ్రీశైల మండలం సుండి పెంటలో గ్రామంలో, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా. హైదరాబాద్ నుంచి శ్రీశైలం కి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తున్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ భద్రత సిబ్బంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకొని భద్రతా సిబ్బంది ఎస్పీ ఆదేశాల మేరకు సుండి పెంటలోని పెట్రోల్ బంకు వద్ద, హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి డ్రైవరు అలాగే వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచిస్తూ మద్యం బాటిల్స్ రాకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ



తనిఖీలలో సీఐ చంద్రబాబు. ఎస్సై సుబ్బారెడ్డి. మరియు పోలీస్ సిబ్బంది. కలిసి తనిఖీలు నిర్వహించారు. మద్యం బాటిల్స్ రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంపై, పలు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్రమబద్ధీకరిస్తున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా బెంచీలు ఏర్పాటు చేసిన కుమారులు



**ఫిబ్రవరి 17 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో, సిరిగోజీ స్టాలిన్ నర్సింలు మరియు రవి, వారి, తండ్రి మరణించినారు వారి జ్ఞాపకార్థంగా మక్క రాజుపేట రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు సిమెంటు బెంచీలు ఏర్పాటు చేసిన కుమారులు, వివరాలకు వెళితే చేగుంట పట్టణనికి చెందిన సిరిగోజీ బాల పోచయ్య, గత కొన్ని సంవత్సరాలు కిందట చేగుంటలో, మంచి పేరు ప్రతిష్టలు పొందిన వ్యక్తిగా, గుర్తింపు తెచ్చుకున్న,వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలవల్ల మరణించారు, వారి జ్ఞాపకార్థంకంగ, వారి కుమారులు, పెద్ద కుమారుడు రవి, చిన్న కుమారుడు,స్టాలిన్ నర్సింలు, మక్కా రాజ్ పేట రొడ్డు ఆటో స్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రెండు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసారు, బెంచిలను ఏర్పాటు చేసినందుకు ఆటో యూనియన్, మరియు, వివిధ గ్రామాల ప్రజలు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ అధ్యక్షుడు, వడ్ల నవీన్, మండల జనరల్ సెక్రెటరీ, కొండి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, రెడ్డిపల్లి మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంగళరావు, మాజీ సర్పంచ్ జగన్ లాల్, ఆటో యూనియన్ సభ్యులు గాండ్ల రవీందర్, రాజు, మహమ్మద్ ఫరీద్, వడ్డే నవీన్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 17.** టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా లింగరాజు పల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది...

## షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్



సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగుతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

## ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యూనిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

## చింతమనేని చిరాకులేల...

దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ.

# లోకేష్ కోసం పవన్ తగ్గుతున్నారా...



ఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది.ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ పాలన ఏ స్థాయిలో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలోనే ఆయన పాలనలో గ్రామా పంచాయితీలు 70 సంవత్సరాలుగా చూడని అద్భుతమైన పురోగతిని చూసింది. పవన్ కళ్యాణ్ లాంటి లీడర్ అధికారం లో ఉంటే ఇలాంటి అద్భుతాలే జరిగతాయని ప్రజలు మాట్లాడుకున్నారు,ఆయన ఇమేజ్ జనాల్లో విపరీతంగా పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం గా ఉంటేనే ఇన్ని చేస్తున్నాడంటే, ఇక సీఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. క్రేజ్ మొత్తం కూటమి లో పవన్ కళ్యాణ్ కి మాత్రమే దక్కుతుంది, నారా లోకేష్ ని అసలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, తండ్రి చాటు బిడ్డగానే ఆయన మిగిలిపోయేలా ఉన్నాడు అంటూ టీడీపీ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో టీడీపీ క్యాడర్, టీడీపీ ఎమ్మెల్యే లు నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ బాగా పెరిగింది. సోషల్ మీడియా లో అటు టీడీపీ అభిమానుల మధ్య, ఇటు జనసేన అభిమానుల మధ్య ఈ అంశంపై పెద్ద ఎత్తున గొడవలు కూడా జరిగాయి. నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ పవన్ కళ్యాణ్ ని మాత్రం సీఎం చేయాలి అనే డిమాండ్ ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ అంశం ఇరు పార్టీల అదిష్టానాల వరకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ కళ్యాణ్ అయితే రిపబ్లిక్ డే రోజున అభిమానులు ఓర్పు వహించాలి అంటూ పెద్ద లేఖనే రాసుకొచ్చాడు.ఆరోజు నుండి వరుసగా 15 రోజుల పాటు పవన్ కళ్యాణ్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మళ్ళీ చాలా కాలం తర్వాత ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీ అయ్యాడు. ఈ 15 రోజులు ఎందుకు ఆయన అంత మౌనం వహించాడు?, నిజంగా ఆరోగ్యం బాగాలేక కనిపించలేదా, లేదా లోకేష్ ని హైలైట్ చేయడానికి, ఈయన లొ ప్రొఫైల్ ఇక నుండి మైంటైన్ చేయాలనీ ఫిక్స్ అయ్యాడా? అనే సందేహాలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. నిన్న జరిగిన మ్యూజికల్ నైట్ లో పవన్ కళ్యాణ్ నారాలోకేష్ గురించి మాట్లాడుతూ 'ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో కీలకమైన అడుగులు వేస్తున్న లోకేష్ గారికి' అంటూ సంబోదించాడు. ఇది పవన్ కళ్యాణ్ యాదృచ్ఛికంగా అన్న మాటలా?, లేకపోతే భవిష్యత్తులో మనం లోకేష్ ని మోయాలి అంటూ తన అభిమానులను ప్రిపేర్ చేయడానికి ఇప్పటి నుండే రెడీ చేస్తున్నాడా అనే సందేహిస్తున్నారు.

**ఓజీ క్రేజీ మాములుగా లేదుగా**

పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాలలో ఓజీ క్రేజ్ రోజురోజుకి బౌండరీలు దాటుతుంది. ఆ సినిమా పేరు వినిపిస్తే చాలు, ఏ సభా ప్రాంగణం అయినా ప్రకంపనలతో హోరెత్తిపోతుంది. ఇంత క్రేజ్ ఒక సినిమాకి చూసి మన తెలుగు ఆడియన్స్ చాలా కాలమే అయ్యింది. 'పుష్ప 2?కి కూడా విడుదలకు ముందు ఈ స్థాయి క్రేజ్ ని చూడలేదు. సుజిత్ కి కేవలం రెండు సినిమాల అనుభవం మాత్రమే ఉంది. ఏ స్టార్ హీరో అయినా పెద్ద డైరెక్టర్ తో చేస్తే క్రేజ్ వస్తుంది, అది సహజం. కానీ పవన్ కళ్యాణ్, సుజిత్ తో సినిమాని ప్రకటించినా ఇంత క్రేజ్ రావడానికి ప్రధాన కారణం, నేటి తరం ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ సినిమా తీస్తుండడం వల్లే. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా అభిమానులు ఓజీ, ఓజీ అని నినాదాలు చేయడం ఆయన్ని ఎంతగా ఇబ్బంది పెట్టాయో మన అందరికీ తెలిసిందే. విజయవాడ లో సీఎం చంద్రబాబు నాయుడుసతీమణి నారా భువనేశ్వరి గారి ఆద్వర్యం లో తలసేమియా వ్యాధి బాధితులకు సహాయం చేయడం కోసం , ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఒక మ్యూజిక్ నైట్ ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఒక్క పైసా రెమ్యూనరేషన్ కూడా ఆశించకుండా, ఈ మ్యూజిక్ నైట్ ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహించాడు. ఈ ఈవెంట్ కి సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అయితే ఈ ;ప్రోగ్రాం మొత్తంలో పవన్ కళ్యాణ్ క్రేజ్ ఒక రేంజ్ లో డామినేట్ చేసింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తమన్ మ్యూజిక్ ఈవెంట్ ని ప్రారంభించేముందు స్టేడియం మొత్తం 'ఓజీ..ఓజీ' నినాదాలతో హోరెత్తిపోయింది.

ఆ ప్రకంపనలు చూసి పవన్ కళ్యాణ్ మౌనం గా అలా చూస్తూ ఉండిపోగా, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మాత్రం షాక్ కి గురయ్యారు. ఆ రేంజ్ లో దద్దరిల్లిపోయేలా చేసారు. తమన్ కూడా ఆ క్రేజ్ ని చూసి నవ్వుకొని, ఓజీ గురించి పాట రూపం లో మాట్లాడుకుందామని ఆయన ఓజీ గ్లిమ్స్ ఆడియో ట్రాక్ ని పాడుతాడు. దీనికి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. దానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా అంతటా తెగ వైరల్ గా మారింది. ఇతర హీరోల అభిమానులు సైతం ఆ వీడియో ని చూసి ఇదేమి క్రేజ్ రా బాబు అని పవన్ కళ్యాణ్ ని ట్యాగ్ చేసి దండం పెడుతున్నారు. మరోవైపు కొంతమంది అభిమానులు తొందరగా ఈ సినిమాని పూర్తి చేసి విడుదల చెయ్యి అన్న, హైప్ మీటర్ ఇప్పటికే బ్లాస్ట్ అయిపోయింది అంటూ చెప్పుకొస్తున్నారు.

# మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ

మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి.జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది.





అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు.

ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

# షర్మిళ వర్సెస్ సునీత...

వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్లు అవుతోంది. కానీ ఇంతవరకు కేసు కొలిక్కి రాలేదు. దీంతో ఆయన కుమార్తె సునీత తీవ్ర అసహనంతో ఉన్నారు.వైఎస్ షర్మిల, సునీతల మధ్య విభేదాలు తలెత్తయా? ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందా? షర్మిల వైఖరిపై సునీత ఆగ్రహంగా ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ముఖ్యంగా వివేకానంద రెడ్డి హత్య అంశం మరుగున పడిపోయింది. ఇది సునీతకు మింగుడు పడడం లేదు. అదే సమయంలో వైయస్ షర్మిల సైతం సైలెంట్ అయ్యారు. దీనిపైన ఎక్కువగా ప్రశ్నిస్తున్నారు సునీత. దీంతో అక్కా చెల్లెలు మధ్య మాటల యుద్ధం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. రాజకీయ ఎదుగుదలకు వివేకానంద రెడ్డి హత్యను వాడుకున్నారని.. ఇప్పుడు న్యాయం చేయలేకపోతున్నారని సునీత మండిపడుతున్నట్లు సమాచారం. కడప పొలిటికల్ సర్కిల్ ఇదే చర్చ నడుస్తోంది.2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వైయస్ వివేకానంద రెడ్డి అప్పట్లో ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార అస్త్రంగా మారింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే నిందితులకు కఠిన శిక్ష పడుతుందని వివేక కుమార్తె సునీత ఆశించారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి సీన్ మారింది. అప్పటివరకు సిబిఐ దర్యాప్తు కోరిన జగన్ అవసరం లేదని తేల్చి చెప్పారు. అసలు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయనపై ఆరోపణలు వినిపించాయి. అప్పటినుంచి వివేక కుమార్తె సునీత న్యాయపోరాటానికి దిగారు. అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆమె పావులు కలిపారు. సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. అయితే సోదరుడు జగన్మోహన్ రెడ్డితో
రాజకీయంగా విభేదించారు షర్మిల. అటు బాబాయి వివేకానంద రెడ్డి హత్య అంశంలో సోదరి సునీతకు మద్దతు తెలిపారు.2024 ఎన్నికలకు ముందు వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు వైయస్ షర్మిల, సునీతలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత డ్యామేజ్ చేయాలో అంతలా చేశారు. వ్యతిరేక ప్రచారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి ఒక కారణం అయ్యారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. వివేకానంద రెడ్డి హత్య కేసు ఒక్క అంచు కూడా ముందుకు కదలడం లేదు. వైయస్ సునీత సీఎం చంద్రబాబు తో పాటు హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను కూడా కలిశారు. హత్య కేసు విచారణ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే నెలలు గడుస్తున్నా కేసు విచారణలో మాత్రం ఎటువంటి పురోగతి లేదు. దీంతో వైఎస్ సునీతలో అసహనం పెరుగుతోంది. ఆమె న్యాయపోరాటం సాగిస్తున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేసు విషయంలో ఆశించిన స్థాయిలో పావులు కదపడం లేదు.మరోవైపు వైయస్ షర్మిల సైతం వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని విడిచిపెట్టారు. గత ఎనిమిది నెలలుగా ఆమె నోటి నుంచి వివేకానంద రెడ్డి హత్య మాటలు రావడం లేదు. దీంతో వైయస్ సునీత షర్మిలపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై గత రెండు రోజులుగా వాట్సాప్ మెసేజ్ ల రూపంలో ఇద్దరి మధ్య యుద్ధం నడుస్తున్నట్లు అంతర్గతంగా ప్రచారం జరుగుతోంది. వివేకానంద రెడ్డి హత్య విషయంలో ఎందుకు సైలెంట్ అయ్యావు అంటూ సునీత షర్మిలను ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందని.. మున్ముందు ఇది ఎంతవరకు దారితీస్తుందోనని అనుమానాలు ఉన్నాయి. అయితే మున్ముందు పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పవన్ పట్టించుకోవడం లేదని గుస్సా అవుతున్నారా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది.

**ఏరికోరి తీసుకున్న...**

గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చుడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే.

**కాపు సామాజికవర్గంలో...**

కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నారు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు.

**ఎనిమిది నెలలు దాటుతున్నా...**

అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యూనిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యూనిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40-50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.



శాన్వి శ్రీవాస్తవ డెనిమ్ స్టైలిష్ వస్త్రధారణ

# ఆ అలవాటుందన్న సంయుక్త

టాలీవుడ్ ఆడియన్స్ కు సంయుక్తా మీనన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగుతో పాటూ తమిళ, మలయాళ సినిమాతో కూడా సౌత్ లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త భీమ్లా నాయక్ సినిమాతో అందరి దృష్టిని అలరించింది. సాగర్ కే చంద్ర దర్శకత్వంలో తెలుగు ఆడియన్స్ కు పరిచయమైన ఈ భామ ప్రేక్షకుల గుండెల్లో చోటు దక్కించుకుంది.

విరూపాక్ష సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకోవడంతో పాటూ మంచి నటిగా కూడా పేరు తెచ్చుకుంది సంయుక్త. అమ్మడు ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంటుంది. సంయుక్తకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగే ఉంది. తాజాగా సంయుక్త ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తన లైఫ్ స్టైల్ గురించి చెప్పే క్రమంలో కొన్ని సంచలన కామెంట్స్ చేసింది. తనకు ఆల్కహాల్ సేవించే అలవాటుందని, కానీ అదే పనిగా తాగనని, ఎప్పుడైనా స్ట్రెస్ ఎక్కువైనప్పుడు మాత్రమే కొంచెం తీసుకుంటానని ఎలాంటి మొహమాటాలు లేకుండా చెప్పింది.

మామూలుగా హీరోయిన్లకు ఇలాంటి అలవాట్లున్నా ఎవరూ బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ సంయుక్త మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ముక్కు సూటిగా చెప్పేసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పి తన



ఫ్యాన్స్ ను ఆశ్చర్యపరిచిన సంయుక్త కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఇక సినిమాల విషయానికొస్తే భీమ్లా నాయక్ మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సంయుక్త మీనన్ ఆ తర్వాత కళ్యాణ్ రామ్ సరసన బింబిసారలో నటించింది. తర్వాత సాయి ధరమ్ తేజ్ సరసన విరూపాక్ష సినిమా చేసి హ్యాట్రిక్ హిట్లు అందుకుంది. తమిళంలో ధనుష్ సరసన చేసిన సార్ సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో అమ్మడు సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం బింబిసార2, స్వయంభు, అఖండ2 సినిమాలతో బిజీగా ఉంది సంయుక్త మీనన్.



కేతికా శర్మ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి

# బాలి దీవుల్లో నటి స్వేచ్ఛా విహారం



ఒంటరి దీవుల్లో స్వేచ్ఛా విహారాన్ని కోరుకోనిది ఎవరు? విదేశీ బీచ్ లు అయితే ఆ మజా వేరుగా ఉంటుంది. మాల్దీవులు, ఫిజీ, బాలి (ఇండోనేషియా) వంటి ఒంటరి దీవులు ఎప్పుడూ స్వేచ్ఛా విహారానికి వెల్ కం చెబుతాయి. ఇటీవల పలువురు బాలీవుడ్ కథానాయికల మల్దీవుల విహారానికి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు బాలి నుంచి స్పషల్ ట్రీట్ అందిస్తోంది మరో యువకథానాయిక.తాజాగా బాలీవుడ్ భామ ఐషా శర్మ 'బాలి' విహారయాత్ర నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేసింది. వీటిలో ఐషా స్వేచ్ఛా విహారం యువతరాన్ని ఆకర్షించింది.

ఐషా తన ముఖవర్చస్సు కోసం, టాన్ క్లియర్ చేసుకునేందుకు ముఖానికి ఫేసియల్ క్రీమ్ తో కనిపించింది. ఈ బ్యూటీ పూల్ సైడ్ ట్రీట్ కి సిద్ధమైంది. బీచ్ సైడ్ రిసార్ట్స్‌లో రీజనవేషన్ కోసం ప్రత్యేకించి తయారు చేసిన ద్రావణానికి సంబంధించిన వీడియోను కూడా ఐషా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది.నెమ్మదిగా ఉదయం, మృధువైన ఆచారాలు.. నాతో నేను ప్రశాంతంగా ఉండటాన్ని ఆస్వాధిస్తాను. నేను ఎలా ఉండాలనుకుంటున్నానో దానికి ప్రతిరోజూ ఒక అడుగు దగ్గరగా ఉన్నాను.. అని వ్యాఖ్యానించింది. అయితే ప్రధాని మోదీ ప్రకారం.. సెలబ్రిటీలు విదేశీ విహారయాత్రల కంటే భారతదేశ పర్యాటకం వృద్ధికి సహకరించేలా స్థానిక ఎగ్జోటిక్ లొకేషన్లను సెలబ్రిటీలు, ప్రజలు ఎంపిక చేయాలి. ఈ రూల్ ప్రకారం.. విదేశాల్లో షికార్లు తగ్గించిన కొందరు భామలు, స్వదేశంలో ఎగ్జోటిక్ లొకేషన్లకు ప్రాధాన్యతనిస్తున్నారు. గోవా, పారా దీప్, లక్షద్వీప్ వంటి దీవులకు వెళుతున్నారు. విదేశీ ఒంటరి దీవిలో స్వేచ్ఛను కోరుకున్న శర్మా గాళ్ బాలీ దీవులకు వెళ్లింది. ఈ సృష్టిలో అందమైన ప్రపంచాన్ని, అరుదైన ప్రదేశాలను వీక్షించే స్వేచ్ఛ అందరికీ ఉంది.